

రోడ్లపైనే నిలిపేస్తున్న వాహనాలు .... ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం

విశాలాంధ్ర-ఆనందపురం: ఆనందపురం తగరపువలస సర్వీస్ రోడ్‌లో పెద్దిపాలెం పారడైజ్ హెూటల్ ఎదురుగా సర్వీస్ రోడ్లో వాహనాలు నిలిపివేయడంతో తీవ్ర ట్రాఫిక్ అంతరాయం కలిగి కలుగుతుంది రోడ్డు పక్కన 2 మెకానిక్ షాప్ లు ఉండడంతో వాహనాలు రోడ్డుపై పెట్టడంతో ఇటూఅటూ గా వస్తున్న వాహనాలు తప్పించుకోవడానికి వీలు లేక తీవ్ర ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది షాపు నిర్వాహకులు వాహనాలను పక్కకు పెట్టకుండా రోడ్డు మధ్యలో నిలిపివేయడంతో వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డులో మెకానిక్ షెడ్ల వల్ల పలు ఇబ్బందులు తలెత్తుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిసర ప్రాంతంలో పోలీసుల వాహనం ఉన్న ట్రాఫిక్ నియంత్రించి వాహనాలను నిలిపి మరమ్మతులు చేపట్టకుండా చర్యలు చేపట్టాలని వాహనదారులు స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

బడుగు, బలహీనవర్గాలకు అశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే

కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్: అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి, మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా శుక్రవారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఈరోజు మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి ఉత్సవాల సందర్భంగా దేశ వ్యాప్తంగా ఆయనకు ఘన నివాళులు అర్పించడం జరుగు తోందని అన్నారు. జ్యోతిరావు పూలే జాతికి చేసిన సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ తెలిపారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం జీవితం అంకితం చేసిన మహనీయుడు అని కొనియాడారు. సమాజంలో అంటరానితనం లేకుండా ఉండడానికి కృషి చేసిన వ్యక్తి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని, అటువంటి మహెూన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ఆడపిల్లలకు విద్య చాలా అవసరమని, ఆర్థిక అసమానతల్లో తేడాలు లేకుండా ఎదగాలంటే చిన్నతనం నుండే చదువు ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే తరానికి ఆదర్శంగా ఉండాలని, ఆ బాధ్యత మనపై ఉందని అన్నారు. ఈ సందర్భంగా బీసీ కార్పొరేషన్, కాపు కార్పొరేషన్ మరియు ఈడబ్ల్యుఎస్ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి కింద 50% బ్యాంకు రుణము, 50% ప్రభుత్వం సబ్సిడీతో 400 యూనిట్లకు గాను రూ.10.45 కోట్ల చెక్కును లబ్ధిదారులకు కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా వివిధ బ్యాంకు అధికారులను జిల్లా కలెక్టర్ సన్మానించారు. చివరగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ మధుసూదనరావు, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ఏ కృష్ణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ ఎమ్.రవికుమార్, జిల్లా పరిషత్ సీఈఓ నారాయణమూర్తి, నాయకులు జిల్లా అధికారులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి ఘన నివాళులు

ముందుగా స్థానిక హెూటల్ గ్రీన్ పార్క్ జంక్షన్ వద్ద గల మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావుతో కలసి పూలమాలాంకరణ చేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ అధికారిణి శ్రీదేవి, జివియంసి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు , హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, సహాయ బీసీ సంక్షేమ అధికారులు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ స్వామివారి వార్షిక కళ్యాణంలో భాగంగా నేటి కార్యక్రమాలు



విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి ఆలయంలో ఉ: 03-00 గం॥లకు : సుప్రభాత సేవ, ఆరాధనం, విశేష హెూమములు, బాలభోగము, గ్రామ బలిహరణం ఉ॥ 06-30 గం॥ల నుండి ఉ॥ 08-00 గం॥ల వరకు పూర్ణాహుతి, మంగళాశాసనము, చూర్ణోత్సవము, వసంతోత్సవము, తిరువీధి సేవ, అవబృధోత్సవము (చక్రవారి). ఉ॥ 08-00 గం॥ల నుండి ఉ॥ 11-30 గం॥ల వరకు సర్వదర్శనములు. మ॥ 11-30 గం.ఎల నుండి మ. 12-30 గం॥ల వరకు మహా రాజభోగము (దర్శనములు నిలుపుదల చేయబడును). రా. 07-00 గం॥ల నుండి రా. 11-00గం॥ల వరకు ఆరాధనం, విశేష హోమాలు, నివేదనం, మృగయోత్సవము (అశ్వవాహనం పై తిరువీధి సేవ) (దొంగలదోపు ఉత్సవం) ధ్వజారోహణము, సంవాద సేవ, పవళింపు, కవాట బంధనం.

ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా ప్రణాళికలు రూపొందించాలి

కలెక్టర్ హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర-విశాఖ: క్షేత్రస్థాయి పరిస్థితులను, అవసరాలను పరిగణనలోకి తీసుకొని నియోజకవర్గ స్థాయి ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా 2047ఏ విజన్ ప్రణాళికలు రూపొందించాలని, మే 15 నాటికి అన్ని ప్రక్రియలను పూర్తి చేసి నివేదించాలని జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాల్లోని అధికారులకు శుక్రవారం స్థానిక ఉడా చిల్డ్రన్ ఎరీనాలో నిర్వహించిన కెపాసిటీ బిల్డింగ్ రెండు రోజుల వర్క్ షాప్ లో ఆయన వివిధ అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. క్షేత్ర స్థాయి అంశాలను అవగతం చేసుకుంటూ.. ప్రజల ఆకాంక్షలకు పెద్దపీట వేస్తూ ప్రణాళికలు తయారు చేయాలని నిర్దేశించారు. ఈ మేరకు ఆయా నియోజకవర్గాల పరిధిలో పని చేయాల్సిన అధికారుల బృందాలను ప్రకటించారు. జిల్లాకు కలెక్టర్ చైర్మన్ గా, నియోజకవర్గానికి ఒక డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారి ఇన్చార్జిగా, ఆయా జోనల్ లేదా మండల స్థాయిలో జోనల్ కమిషనర్, ఎంపీడీవోలు కన్వీనర్లుగా వ్యవహరిస్తారని, ఒక్కో కమిటీలో ఐదుగురేసి సచివాలయ సిబ్బంది కూడా ఉంటారని వెల్లడించారు. వీరంతా సమన్వయం వహించి స్వర్ణాంధ్ర ఏ2047 విజన్ ప్రణాళిక అనుగుణంగా తాత్కాలిక వార్షిక ప్రణాళికలను తయారు చేయాలని సూచించారు. ఆయా నియోజకవర్గాల్లో ఉండే ప్రజల అవసరాలను ప్రధానంగా తీసుకోవాలని, భవిష్యత్ రూపురేఖలు మార్చే విధంగా ప్రణాళికలు ఉండాలని పేర్కొన్నారు. ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాల్లోని గుర్తించిన సెక్టార్లను గుర్తిస్తూ చర్యలు తీసుకోవాలని చెప్పారు. మే 15వ తేదీ నాటికి ప్రణాళికలు తయారు చేసి నివేదించాలని ఈ సందర్భంగా కలెక్టర్ నిర్దేశించారు. కార్యక్రమంలో రాష్ట్ర నోడల్ అధికారి, మూడు జిల్లాల ఉన్నత స్థాయి అధికారులు, ఆర్డీవోలు, డిప్యూటీ కలెక్టర్లు, ప్రణాళిక విభాగం అధికారులు, సీపీఓ శ్రీనివాసరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఈపిడిసిఎల్ లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: : దేశంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ డైరెక్టర్ ఫైనాన్స్ డి చంద్రం ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని సంస్థ కార్పొరేట్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. సంస్థ కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి సంస్థ డైరెక్టర్లు వి విజయలలిత, బి రామచంద్రప్రసాద్, సజిఎం లు డి సుమన్ కళ్యాణి, జె శ్రీనివాసరావు, అచ్చి రవి కుమార్, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

సీపీఐ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర-మల్కాపురం: మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా పారిశ్రామిక ప్రాంతం పరిధి 63వ వార్డు లో గల కాకరలోవ భగత్‌సింగ్ జంక్షన్ లో జ్యోతిరావు పూలే చిత్రపటానికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కాంద్రేగుల సత్యాంజనేయ, గుడాల రాంబాబు పూలమాలవేసి శుక్రవారం నివాళులు అర్పించారు అనంతరం నాయకులు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే చేసిన సేవలు మరువలేనివి ఆయన ఆశయ సాధనకు మనమందరము పాటుపడాలి మరి ముఖ్యంగా చదువు లేని బడుగు బలహీన వర్గాల ప్రజలకు చదువు నేర్పించిన చదువుల గురువు మహాత్మ జ్యోతిరావు పూలే ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు ఆయన జయంతి ఉత్సవాలు ఘనంగా చేయాలని మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో టీ కామేశ్వరరావు రంగీల అప్పారావు, బి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక విప్లవ జ్యోతి మహాత్మా జ్యోతిబాపూలే

పిసిసి ప్రధాన కార్యదర్శి మూల వెంకటరావు

విశాలాంధ్ర-పెందుర్తి: దేశమనే దేహానికి శూద్రులే ప్రాణం, వారే రక్తనాళాలు అన్న మహాత్మ జ్యోతిబా పూలే వ్యాఖ్యలు అక్షర సత్యాలని పిసిసి ప్రధాన కార్యదర్శి మూల వెంకటరావు పేర్కొన్నారు. పూలే 198వ జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన వెంకట్రావు మీడియాతో మాట్లాడుతూ వర్తమాన సమాజంలో ఇలాంటి వ్యాఖ్యలను ఇప్పటి ప్రజలు పెద్దగా పట్టించుకోకపోవచ్చు కానీ, సమాజంలో అణగారిన వర్గాల కోసం ఒక వ్యక్తి అలుపెరిగిన పోరాటం చేయడం అందులో ఎదురైన కష్టాలను ఓర్చుకొని ముందుకు సాగడం సామాన్య విషయం కాదని స్పష్టం చేశారు. అందుకే జ్యోతిరావు పూలే నేటికీ సమాజంలో అనేక వర్గాలకు ఆరాధ్యుడుగా కొనసాగుతున్నారన్నారు. సమాజానికి పునాదిరాళ్లుగా నిలిచిన నిమ్న జాతుల ఉన్నతి కోసం పోరాడిన పూలే మహాత్మ అన్న బిరుదుకు నూరు శాతం అర్హుడు అని పేర్కొన్నారు. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పూలే రాసిన గులాంగిరి కథానికలోని భావాలు కోట్లాదిమంది ప్రజలను ఆలోచింపచేసాయని, వర్ణ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడేలా పురిగొల్పాయని తెలిపారు. తన జీవితం మొత్తం అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన పూలే 1890 నవంబరు 28న కన్నుమూశారని నేటి సమాజంలో పూలే ఆలోచనలకు ఎంతో ప్రాధాన్యత ఉందని తెలిపారు. చాలాకాలంగా వెనుకబడిన వర్గాలను కేవలం ఓటు బ్యాంకు గానే చూస్తున్న రాజకీయాల్లో మార్పు రావాలని, వారికి ప్రభుత్వ ఫలాలు పరిపూర్ణంగా అందేలా చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. బీసీ వర్గాల కోసం ప్రత్యేకంగా విద్యాసంస్థలను ఏర్పాటు చేయాలని, వారి ఉన్నత చదువులకు ఆర్థిక చేయూతని అందించాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. అలాగే సాంప్రదాయ వృత్తుల వారికి కొత్త సాంకేతిక పరిజ్ఞానం అందించి వారి ఉత్పత్తులు అంతర్జాతీయ స్థాయిలో ఎగుమతి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. సమానత్వం అనే భావన అన్ని కుటుంబాల్లోనూ కలిగేలా మార్పు తీసుకురావాలని, అప్పుడే గాంధీ, అంబేద్కర్, పూలే వంటి మహనీయుల విగ్రహాలకి దండలు వేసి దండాలు పెట్టే వారి ఆశలు, ఆకాంక్షలు నెరవేరుతాయని పేర్కొన్నారు. సత్యం సమానత్వం సాధించిన రోజే పూలే కలలు కన్న సమాజం ఏర్పడుతుందని ఆ విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని రాష్ట్రంలోని బీసీలు తరపున విజ్ఞప్తి చేస్తున్నట్లు మూల వెంకటరావు ప్రకటించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి బోయి వెంకటరమణకు డాక్టరేట్

విశాలాంధ్ర-విశాఖపట్నం: ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగ పరిశోధక విద్యార్థి బోయి వెంకటరమణకు డాక్టరేట్ లభించింది. శుక్రవారం ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను వెంకటరమణ స్వీకరించారు. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగ ఆచార్యులు పి.మల్లికార్జునరావు పర్యవేక్షణలో ఎమోడిఫైడ్ పోలినామియల్ డిఫరెన్షియేషన్ మెథడ్ ఫర్ హైయర్ ఆర్డర్ అన్సర్టెన్ సిస్టమ్స్ యూజింగ్ అఫైన్ అర్థమెటిక్‌ఎ అనే అంశంపై జరిపిన పరిశోధనకు గాను డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా వెంకటరమణను విభాగాచార్యులు పరిశోధకులు అభినందించారు.

పల్లెకు పోదాం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు

విశాలాంధ్ర-పద్మనాభం: పద్మనాభ మండలం అనంతవరం,పాత కొవ్వాడ గ్రామాలలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు ముందు గా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. పార్లమెంట్ సభ్యుల నియోజకవర్గ అభివృద్ధి నిధులతో శాంక్షన్ అయిన 3 త్రాగునీటి బోరు బావులకు భూమి పూజచేశారు. మండు వేసవిలో పేద ప్రజలు నీటి ఎద్దడి సమస్య లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అనంతవరం ప్రభుత్వం పశు వైద్యశాలను సందర్శించి వైద్యులు, రైతుల తో పశువులకు అందుతున్న వైద్యం, మందులు గురించి వివరముగా ముఖాముఖి చర్చించారు. ప్రభుత్వ పాఠశాల మరియు దేవాలయంలో కార్యకర్తలు, స్థానికుల తో కలిసి స్వచ్ఛభారత్ నిర్వహించారు. అంగనవాడీని సందర్శించి విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల సమక్షంలో కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న పౌష్టిక ఆహారము పాలు, పండ్లు, కిచిడి , పొంగల్ , రాజ్మా రైస్, గుడ్లు మొదలగునవి రోజువారి మెనూ ప్రకారము సకాలంలో సరఫరా చేస్తున్నారా లేదా అనియు, పిల్లలకు ప్రతి నెల వైద్య పరీక్షలు నిర్వహించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులతో ముఖాముఖి చర్చలు జరిపారు . ప్రధాని మోడీ సుపరిపాలనలో మహిళలకు ఉజ్వల్ గ్యాస్ ప్రధానమంత్రి ఆవాస్ యోజన గృహాలు, జీరో బ్యాలెన్స్ అకౌంట్ లబ్ధిదారులతోటి ముద్ర రుణాల లబ్ధిదారులతోనూ, పిఎం కిసాన్ యోజన లబ్ధిదారులతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి వారితో మమేకమైనరు. కార్యకర్తలతో పురవీధులలో ఇంటింటికి తిరిగి కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు తెలియజేశారు. సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలాగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కార్యకర్తల సమావేశంలో కోరారు . ఆనాడే మోడీ కలలుగన్న వికసితభారత్ లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. కార్యక్రమంలో బిజెపి నేతలు వేదుల దక్షిణామూర్తి, పద్మనాభ మండల బిజెపి ఇన్చార్జ్ రూపాకుల రవికుమార్, మండల అధ్యక్షురాలు తమటాప్పు నాగమణి ప్రసంగించారు. ఏఎంసీ చైర్మన్ కురుమిళ్ళ రామస్వామి నాయుడు డాక్టర్ అరుల్ డి ఈ ఈశ్వరి భాయ్ ఏఈ హరీష్ గోపాలమిత్ర సభ్యులు ఉపాధి హామీ పథకం ఫీల్డ్ ఆఫీసర్ సత్యం ఈ సమావేశంలో బిజెపి నేతలు మండల మాజీ అధ్యక్షులు రెడ్డిపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ అప్పారావు, మండల ఉపాధ్యక్షులు పాలూరి కృష్ణారావు, మచ్చ సోమేశ్వరరావు, ప్రధాన కార్యదర్శులు కలగర్ల పేరాజు, సిరిపురపు వెంకటరావు కార్యదర్శి, మరగడ గౌరీ రెడ్డి, గద్దె అప్పలనాయుడు, కే సత్యవతి, అప్పన్న, సిహెచ్ కృష్ణ, ఈశ్వరరావు, విశాఖ నగర వైద్య విభాగ నాయకుడు వెంకటేశ్వరరావు, ప్రసాద్ రాజు, మండల యువమోర్చా అధ్యక్షులు జొన్నాడ గౌరీ అప్పారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆనందపురం నుంచి విశాఖ ఆర్కె బీచ్ కాళీమాత మందిరం వరకు హనుమాన్ బైక్ ర్యాలీ కై ఏర్పాట్లు

విశాలాంధ్ర-ఆనందపురం: శ్రీ హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఆనంద పురం నుంచి విశాఖ ఆర్కె బీచ్ లోని కాళీమాత మందిరం వరకు శనివారం బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు హనుమాన్ విజయోత్సవ కమిటీ ప్రతినిధి తమ్మిన నరసింగరావు శుక్రవారం వెల్లడించారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. శనివారం మధ్యాహ్నం 2.30 గంటలకు ఆనందపురం గాయత్రి డిగ్రీ కళాశాల మైదానం నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. ఆనందపురం పూలమార్కెట్, మధురవాడ, పీఎం.పాలెం మీదగా విశాలాక్షినగర్ వద్ద బీచ్ రోడ్డులోకి ప్రవేశించి తేనేటిపార్కు, వుడా పార్కు మీదగా కాళీమాత ఆలయానికి చేరుకుంటుందన్నారు. అనంతరం బీచ్ రోడ్డులో హనుమాన్ శోభాయాత్ర ఉంటుందన్నారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా హనుమాన్ భక్తులు ఎవరైనా పాల్గొనవచ్చున్నారు. ఈ కార్యక్రమానికి పద్మనాభం, ఆనందపురం, భీమిలి మండలాల నుంచి సుమారు 1500 ద్విచక్ర వాహనదారులు వస్తున్నట్లు అంచనా వేశామన్నారు. దీనికి సంబంధించిన గ్రామాల్లో అన్నిపార్టీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ఆలయాల కమిటీలను కలిసి ఆహ్వానించడం, ప్రచార పత్రాలు అందించడం జరిగిందన్నారు. చేపలుప్పాడ నుంచి, మధురవాడ ప్రాంతం నుంచి కూడా బైక్ర్యాలీ ఉంటుందన్నారు. బైక్ర్యాలీలో పాల్గొనే భక్తులకు కావాల్సిన ఏర్పాట్లు చేశామన్నారు. మూడు ప్రాంతాల నుంచి భీమిలి నియోజకవర్గంలో హనుమాన్ భక్తులంతా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మరోసారి పిలుపునిచ్చారు.

510 కోట్లు ఆస్తి పన్ను వసూళ్లకు జీవీఎంసీ కి ఉత్తమ అవార్డు

కలెక్టర్, జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: 2024-25 ఆర్థిక సంవత్సరంనకు సంబంధించి మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ఆస్తి మరియు ఖాళీ జాగా పన్నులు వసూళ్లలో 510 కోట్ల రూపాయలు వసూలు చేసి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని, అందుకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్.సురేష్ కుమార్, విజయవాడలో గురువారం జీవీఎంసీకి లభించిన ఉత్తమ స్థానం అవార్డును జివిఎంసి అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మకు అందించారని, ఇది పూర్తిగా విశాఖ నగరంలో గల గృహ యజమానులు, ఆస్తిపన్నుదారులు అధిక మొత్తంలో పన్నులను చెల్లించి సహకారం అందించినందుకు గాను ఈ అవార్డు జీవీఎంసీకి లభించిందని విశాఖ జిల్లా కలెక్టర్ మరియు జీవీఎంసీ ఇంచార్జ్ కమిషనర్ ఎం ఎన్. హరేంధిర ప్రసాద్ శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ అవార్డును జీవీఎంసీ అదనపు కమిషనర్ ఆర్. సోమన్నారాయణ జిల్లా కలెక్టర్ మరియు జీవీఎంసీ కమిషనర్ కు శుక్రవారం కలెక్టర్ ఆఫీసులోని ఆయన చాంబర్లో అందించగా కమిషనర్ సంతోషం వ్యక్తం చేస్తూ ఆస్తి పన్నుదారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవీఎంసీ ఆస్తి, ఖాళీ జాగా పన్నులను వసూలు చేయుటలో జీవీఎంసీ అదనపు కమిషనర్ ఆర్.సోమన్నారాయణ, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ), రెవిన్యూ అధికారులు, సిబ్బంది కృషి ఉందని తెలిపారు. ప్రస్తుతం 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి, ఖాళీ జాగా పన్నులను ఒకేసారి చెల్లించిన యెడల 5 శాతం రాయితీ ఈ నెల అనగా ఏప్రిల్ 30వ తేదీ వరకు ప్రభుత్వం కల్పించిందని, అలాగే 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మార్చి నెలలో ప్రభుత్వ సెలవులు ఎక్కువగా ఉన్నందున చాలామంది ఆస్తి మరియు ఖాళీ జాగా పన్ను పై ప్రభుత్వం కల్పించిన 50 శాతం వడ్డీ రాయితీని వినియోగించుకో లేనందున వారికి మరొక సదవకాశం కల్పిస్తూ 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు ఉన్న బకాయిలతో సహా ఆస్తి, ఖాళీ జాగా పన్నులను ఏక మొత్తంలో ఒకేసారి చెల్లించుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి, ఖాళీ జాగా పన్నుల వడ్డీ పై 50 శాతం రాయితీని 2025 ఏప్రిల్ 30వ తేదీ వరకు పొడిగించిందన్నారు. కావున జీవీఎంసీ పరిధిలోని ఆస్తి మరియు ఖాళీ జాగా పన్నుదారులు, గృహ యజమానులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విశాఖ నగర అభివృద్ధికి, మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ఆర్థిక పరిపుష్టికి సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆస్తి పన్నుదారులకు విజ్ఞప్తి చేశారు.

వైసీపీ కార్యాలయంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పద్మనాభం: మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శుక్రవారం పద్మనాభం వైయస్సార్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పద్మనాభం మండల ఎంపీపీ కంటుబోతు రాంబాబు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు . ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని అన్నారు . ఆయన చేసిన సేవలు మరువలేనివి అని చెప్పారు. అంటరానితనం,కుల వివక్ష నిర్మూలనతో పాటు మహిళల అభివృద్ధికి కృషి చేసిన మహెూన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే అని అన్నారు. భావితరాల కోసం జ్యోతిరావు పూలే అనేక కష్టనష్టాలు అవమానాలు ఎదుర్కొన్నట్టు ఆయన చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతీ కార్యకర్త కూడా జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణం గా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమ సమాజ స్థాపన పూలే ఆశయం

విశాలాంధ్ర-విశాఖపట్నం: ఆంధ్ర విశ్వవిద్యాలయం నందు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను నేడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి.పి.రాజశేఖర్ పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలె జీవితం నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహారావు మాట్లాడుతూ సమసమాజ స్థాపనకు, అదేవిధంగా మహిళావిద్యకి, స్త్రీల అభ్యున్నతికి జ్యోతిరావు పూలే దంపతులు చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఆచార్య జి.శశిభూషణరావు, ఆచార్య ఎం.వి.ఆర్ రాజు, ఆచార్య గిరిజ శంకర్, ఆచార్య నగరాజకుమారి, డీన్లు ఆచార్య టి.వెంకటకృష్ణ, ఆచార్య కె.ఈశ్వర్ కుమార్, కె.బసవయ్య, ఎస్.హరినాథ్, ఎస్సీ,ఎస్టీ బీసీ-సి టీచర్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు టి.షారోన్ రాజు, డైరెక్టర్లు, పలువురు ఆచార్యులు, అధికారులు మరియు విద్యార్థులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పినగాడిలో ఘనంగా శ్రీ ముత్యమాంబ పండగ

విశాలాంధ్ర-పెందుర్తి: పెందుర్తి మండలం పినగాడి గ్రామ దేవత శ్రీ ముత్యమాంబ అమ్మవారి పండుగ అనుపు మహెూత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. సర్పంచ్ బయలపూడి వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన పండగలో పెద్ద సంఖ్యలో భక్తులు ఉదయం నుంచి అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సహా పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు. తొలేళ్ళ రోజున తూర్పుగోదావరికి చెందిన కళాకారులతో ఏర్పాటుచేసిన కాళికా వేషాలు, నృత్య ప్రదర్శనలు ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయి. శ్రీరామ యూత్ సభ్యులు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పండుగ రోజున గుడి ఆవరణలో భక్తులకు మజ్జిగ, పులిహెూర ప్రసాదాన్ని అందించారు. క్రేజీ గైస్ యూత్ ఆధ్వర్యంలో చల్లని కర్బూజా ముక్కలు భక్తులకు పంపిణీ చేశారు. విద్యుత్ దీప అలంకరణతో భారీ బాణాసంచా ప్రదర్శన కనుల పండగ జరిగింది. రెండు స్టేజీలపై ఏర్పాటుచేసిన డాన్స్ బేబీ డాన్స్ నృత్యాలు ప్రజలను ఆకట్టుకున్నాయి.

కేజీహెచ్ లో జనన ధృవీకరణ కేంద్రం, బయోరాడ్ డి 10 హెచ్‌పిసిఎల్ మిషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



విశాలాంధ్ర-విశాఖ కలక్టరేట్: విశాఖపట్నంలోని ప్రతిష్టాత్మక మైన కింగ్ జార్జ్ హాస్పిటల్ (కేజీహెచ్)లోని ప్రసూతి , గైనకాలజీ (ఓబీజీవై) విభాగంలో జనన ధృవీకరణ కేంద్రాన్ని ప్రారంభించడం నాకు ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మరియు శిశు సంరక్షణ విభాగం చేసిన అభ్యర్థన మేరకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కేజీహెచ్ సిబ్బంది తెలిపారు కార్యక్రమంలో పుట్టిన ప్రతి బిడ్డకు గుర్తింపు అనేది ఒక ప్రాథమిక హక్కుని ఈ గుర్తింపునకు ముఖ్య ఆధారం జనన ధృవీకరణ పత్రం అని తెలిపారు ఇప్పటివరకు జనన ధృవీకరణ పత్రం కోసం తల్లి దండ్రులు వేర్వేరు కార్యాలయాల కు వెళ్లవలసి వచ్చేది దీనివలన వారికి సమయం మరియు శ్రమ వృథా అయ్యేదని తెలిపారు. ఇప్పుడు ఈ నూతన జనన ధృవీకరణ కేంద్రం ఓబీజీవై విభాగంలోని ప్రసూతి గదికి సమీపంలోనే ఏర్పాటు చేయ బడటం వలన పుట్టిన శిశువు యొక్క జనన ధృవీకరణ ప్రక్రియ సులభతరం అవుతుందన్నారు. కేవలం 24 గంటల్లోనే జనన ధృవీకరణ పత్రం అందించబడుతుందనీ , అంతే కాకుండా తల్లులు తమ ఆధార్ కార్డుతో వచ్చిన వెంటనే ఈ ప్రక్రియ పూర్తి చేయబడుతుందనీ సూపరిండెంట్ శివానంద తెలిపారు. అదేవిధంగా నామ కరణం జరిగిన తర్వాత తల్లి దండ్రులు తిరిగి వచ్చి శిశువు పేరును జనన ధృవీకరణ పత్రంలో మార్చుకునే సౌలభ్యం కూడా ఇక్కడ కల్పించబడిందన్నారు . ఇది నిజంగా ఒక గొప్ప విషయం అని అన్నారు. ఈ కార్యక్రమానికి సహ కరించిన ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, కేజీహెచ్ సూపరింటెండెంట్, ఓబీజీవై విభాగాధిపతి , సిబ్బంది అందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్య క్రమంలో కేజీహెచ్ సిబ్బంది, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానం, సింహాచలం,
విశాఖపట్నం జిల్లా. ఆంధ్రప్రదేశ్: ఫోన్ నెం. 08912764949
Website: www.simhachalamdevasthanam.net Email: endow-cosvlnsd@gov.in
సీల్డ్ కొటేషన్ షార్ట్ టెండర్ ప్రకటన
ఇ-ఆఫీస్ ఫైల్ నెం. SVLNSD-TMPLOD1/1/2024-SA(D1) తేది. 11.04.2025
శ్రీ స్వామి వారి దేవస్థానం నందు తేది.30.04.2025న జరగబోవు చందనోత్సవం. సందర్భముగా కొండపైన మరియు కొండ దిగువున పోలీస్ సిబ్బంది, అధికారులకు మరియు డిప్యుటేషన్ పై వచ్చు ఇతర శాఖ అధికారులకు తేది.29.04.2025 నుండి తేది.30.01.2025 వరకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం మరియు రాత్రి భోజనం) ఏర్పాటు చేయుటకుగాను సీల్డ్ టెండర్లు ఆహ్వానించడమైనది. సీల్డ్ టెండర్లు దరఖాస్తులు శ్రీ స్వామి వారి కొండపైన అన్నదాన విభాగము నందు తేది. 14.04.2025 ఉదయం గం.09.00ల నుండి తేది. 21.04.2025 సాయంత్రం గం.05.00ల వరకు షెడ్యూల్స్ పొంది, సదరు షెడ్యూల్స్ పూరించి తేది. 22.04.2025 ఉదయం గం.10.00ల లోపు సీల్డ్ టెండర్లు డాక్యుమెంట్లను అన్నదాన విభాగము నందు గల టెండరు బాక్స్ లో వేయవలెను. తదుపరి తేది. 22.04.2025 ఉదయం గం.11.00లకు టెండర్ దారుల సమక్షములో టెండరు బాక్స్ తెరువబడును. ఇతర వివరముల కొరకు కార్యాలయ సమయముల నందు సంప్రదించగలరు.
Contact No.
+919885054588, +918686366969 సం/-కె.సుబ్బారావు, కార్యనిర్వహణాధికారి

దాకమర్రిలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర-భీమిలి : భీమిలి మండలం దాకమర్రి పంచాయతీలో ఘనంగా జ్యోతి రావు పూలే 198 వ జయంతి వేడుకలు దళిత కులాల సంక్షేమ సేవా సంఘం (డికేఎస్ఎస్) ఆధ్వర్యంలో ఘనంగా శుక్రవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భీమిలి తహసిల్దార్ పి.రామారావు, డికేఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు పతివాడ రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారతదేశంలో అణగారిన కులాలకు దశను దిశను నిర్దేశించినటువంటి మహోన్నతమైన వ్యక్తి జ్యోతిరావు పూలేనని అన్నారు. నేటి సమాజంలో ఉన్న ప్రతి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు ఆయన చేసిన ఉద్యమాలను గుర్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు శంకరబుక్త.ప్రకాష్ చెల్లూరు నాని, దళిత నాయకులు రవ్వ ఈశ్వరరావు, బోనీ.కృష్ణ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భాగం ఆధ్వర్యంలో పూలే జయంతోత్సవాలు

విశాలాంధ్ర-భీమిలి : భీమునిపట్నం మహాత్మ జ్యోతిరావు పూలే 198 జయంతి కార్యక్రమం భీమునిపట్నం అంబేద్కర్ కాలనీలో ఉత్తరాంధ్ర దళిత నాయకులు భాగం గోపాలరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు జ్యోతిరావు పూలే చిత్రపటానికి ప్రముఖ అంబేద్కరీయులు గోడి నాగేశ్వరరావు గోడి సుజాత దంపతులు పూలమాలలు వేసి నివాళులర్పించారు పిమ్మట గోడి నాగేశ్వరరావు మాట్లాడుతూ నిమ్న జాతులను విద్యకు దూరంగా ఉంచిన రోజులలో తన సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి దళితవాడలో పర్యటించి విద్యను అందించిన మహోన్నతమైన వ్యక్తి జ్యోతిరావు పూలే అని కొనియాడారు సమాజంలో కులపరమైన వివక్షతను అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని త్యాగం చేసిన మహాత్మునిగా అభివర్ణించారు కార్యక్రమం నిర్వాహకులు ఉత్తరాంధ్ర దళిత నాయకులు భాగం గోపాలరావు మాట్లాడుతూ మహిళోద్ధరణకు కృషిచేసిన మహనీయునిగా గొప్ప సంఘసంస్కర్తగా సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన మహా మనిషిగా కీర్తించారు ఆయన అడుగుజాడలలో ఎస్సీ బీసీ ఈరోజు విద్యను అందిపుచ్చుకున్నారు అని అన్నారు ఈ కార్యక్రమంలో కే కృష్ణవేణి మామిడి శివ తిరుకోటి లక్ష్మి బి లక్ష్మి జి గౌరీ కే లక్ష్మి కే రేవతి పి రామలక్ష్మి కే వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిబాపూలే సేవలు స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర-మల్కాపురం: అంటరానితనం నిర్మూలనకు, బాల్య వివాహాలు, కుల వివక్షత, మూఢ నమ్మకాలు మొదలైన వాటిని పారద్రోలడానికి జ్యోతిబాఫూలే ఎంతో కృషి చేశారని జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాల్లో ఆమె ప్రసంగిస్తూ- బాలికల విద్యకు, వారి సంక్షేమానికి జ్యోతిబాఫూలే ఎంతో కృషి చేశారని, 1848లో పూనే లో మొట్టమొదటి బాలికల పాఠశాల ను నిర్మించారని, మహిళల అభివృద్ధిలో జ్యోతిబాఫూలే పాత్ర మరువ లేనిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై. అనసూయ దేవి ప్రసంగిస్తూ- జ్యోతిబాఫూలే రచించిన "గులాం గిరి" అనే గ్రంథం ప్రపంచ బానిసత్వం పై ఆయన ఎక్కుపెట్టిన బాణం అని అన్నారు. సమావేశంలో జాతీయ సేవా పథకం ఇతర ప్రోగ్రాం అధికారులు అంజలి, సంధ్య, నదియా మరియు అధ్యాపకులు శాంతి, త్రివేణి, గ్రంథాలయ అధికారి శిరీష మాట్లాడారు. జ్యోతిబాఫూలే, సావిత్రిబాయి ఫూలే పై నిర్వహించిన క్విజ్ పోటీలో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతిబాఫూలేపై నిర్మించిన వీడియోలను ప్రదర్శించారు.

చిన్నారుల్లో విభిన్న నైపుణ్యాలను పెంపొందించాలి

విశాలాంధ్ర-విశాఖపట్నం: ఆంధ్ర విశ్వవిద్యాలయం ఐఏఎస్ఈ, ఏయూ విద్యావిభాగంతో సంయుక్తంగా జాతీయ విద్యా విధానం 2020 - సహిత విద్యలో నూతన బోధనా పద్ధతులుచ అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల పునరావాస విద్యా కార్యక్రమం (అధ్యాపకుల పునఃశ్చరణ తరగతుల) ని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఐఏఎస్ఈ ప్రిన్సిపల్ ఆచార్య డి.నగరాజా కుమారి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆచార్య నగరాజ కుమారి మాట్లాడుతూ దివ్యాంగ చిన్నారుల్లో విభిన్న నైపుణ్యాలను పెంపొందించే దిశగా అధ్యాపకుల కృషి చేయాలని అన్నారు. వివిధ శారీరక, మానసిక వైకల్యం కలిగిన దివ్యాంగ చిన్నారులు తమ జీవనం సాగించడానికి ఉపయుక్తంగా నిలిచే నైపుణ్యాలను వారిలో పెంపొందించడానికి అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. రెండు రోజుల శిక్షణా తరగతులలో నిపుణులు అందించే సూచనలను ఆచరణలో చూపుతూ తమ బోధన సామర్ధ్యాలను పెంపొందించుకోవాలని అధ్యాపకులకు ఆమె సూచించారు. సదస్సు కోఆర్డినేటర్ ఏయు విద్యా విభాగాధిపతి ఆచార్య టి షారోన్ రాజు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగ చిన్నారుల కోసం వారిలో అవసరమైన బహుళ నైపుణ్యాలను పెంపొందించడానికి పలు సాంకేతిక ఉపకరణాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వీటి ఉపయోగాలను వివరిస్తూ, వీటిని వినియోగించి తమ భావాలను తెలిపే విధంగా విద్యార్థులకు శిక్షణ అందించాలని అధ్యాపకులకు సూచించారు. కార్యక్రమంలో రిహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఆర్.సి.ఐ బిన్యూఢిల్లీ) పూర్వ సభ్యులు ఆర్. రంగనాథన్, డాక్టర్ ఎం.ప్రభాకర్ రావు, డాక్టర్ మదన్ మోహన్, డాక్టర్ అన్నపూర్ణ తదితరులు పాల్గొని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్.సి.ఐ సభ్యత్వం కలిగిన 50 మంది ప్రత్యేక ఉపాధ్యాయులు వృత్యంతర శిక్షణ కోసం హాజరయ్యారు. కార్యక్రమంలో విద్యావిభాగం, ఐఏఎస్ఈ అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-పద్మనాభం: అయినాడ గ్రామంలో ప్రకృతి వ్యవసాయం పై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కురిమిన లీలావతి, గ్రామ సర్పంచ్ అరుణ జ్యోతి , స్థానిక రైతులు పాల్గొన్నారు . ఈ సమావేశంలో రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ లీలావతి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానాలను రైతులు అలవర్చుకోవాలని, రసాయనాలకి దూరంగా ఉంటూ ప్రకృతి సిద్ధమైన వ్యవసాయాన్ని అవలంబించడం ద్వారా భావి తరాల బంగారు భవిష్యత్తుకి దోహద పడవచ్చని రైతులకు పిలుపునిచ్చారు. నవధాన్యాల సాగు. ప్రకృతి వ్యవసాయ విభాగానికి చెందిన ఎన్ ఎఫ్ ఐ మహేంద్ర ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. అదే విధంగా అయినాడ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ రైతులుగా విశేష కృషి చేస్తున్న కురిమిన సత్యారావు నీ గొడ్డు కృష్ణ ఉత్తమ ప్రకృతి వ్యవసాయ రైతులుగా గుర్తించి వారిని గ్రామ పెద్దల సన్మానించి గౌరవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ లావణ్య, ప్రకృతి వ్యవసాయ ఎం టి విద్యా సాగర్ ఇతర ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శవాలు (పుంజు)నర్సింగరావు మృతి

విశాలాంధ్ర-ఆనందపురం : ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి అనాధ శవాలను ముందుగా తీయాలన్నా శవాలు (పుంజు) ఆలియాస్ సియాద్రి నర్సింగ్ రావు(44) శుక్రవారం మృతి చెందారు. ఈయనకు ముగ్గురు పిల్లలు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు, ఉన్నారు. నర్సింగరావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు దహన సంస్కారాలు చేశారు ఆనందపురం మండలం ఎల్వి పాలెం ఎస్సీ కాలనీకి చెందిన సియాద్రి దేవుడు- అప్పమ్మ దంపతులకు ఆరుగురు కుమారులు ఒక కుమార్తె రెండో సంతానమైన నర్సింగరావు చిన్నప్పటినుండి చలాకీగా ఉంటూ పోలీస్స్టేషన్లో గత 20 సంవత్సరాలుగా సేవలందించాడు .మండలంలో ఎక్కడైనా గుర్తుతెలియని మృతదేహాలు ఉంటే మొదటగా పోలీసులు నర్సింగ్ రావుని పిలిపించి బాడీని వెలికి తీసి భుజాలపై మూసుకుని వెళ్లి వాహనాల్లో వేసేవాడు. జంకు భయము లేకుండా అనేక అనాధ సవాలకు సేవలందించి అందించేవాడు. ఆయన మృతి చెందడంతో దళిత నాయకుడు అన్నయ్య సింహాద్రి రాంబాబు, అనేకమంది స్థానిక నాయకులు పరామర్శించారు.

నేటి తరానికి మీ దాంపత్య జీవితం ఆదర్శం కావాలి

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

విశాలాంధ్ర-భీమిలి : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, భీమిలి జోన్ 3వ డివిజన్ కార్పొరేటర్ గంటా అప్పలకొండ దంపతులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు 35వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. విశాఖపట్నం ఎంవీపిలో గంటా నూకరాజు దంపతులకు శాలువా కప్పి మొక్కను బహుమతిగా ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసారు. మీ దాంపత్యం నూరేళ్ల ఈ మొక్కలా పచ్చగా ఉండాలని ఆశీర్వదించారు. మీ దాంపత్య జీవితం నేటి తరానికి ఆదర్శంగా ఉండాలని, ఇంకా భవిష్యత్తులో ఉన్నతమైన పదవులు పొంది మీరనుకున్న లక్ష్య సాధనలో అజేయంగా నిలవాలని ఆకాంక్షిస్తూ ఇరువురు దంపతులకు గంటా పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు, కార్పొరేటర్ గంటా అప్పల కొండ దంపతులు ఎమ్మెల్యేకి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేసారు. మా ప్రియతమ నాయకులు, మాకు రాజకీయాల్లో ఎంతో ఆదర్శంగా ఉండే మా నియోజకవర్గం శాసనసభ్యులు శుభాకాంక్షలు మాకు ఎంతో ధైర్యాన్ని, నమ్మకాన్ని ఇచ్చాయని అన్నారు. గంటా కి మా దంపతుల తరపున కృతజ్ఞతలు అని అన్నారు.

బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు సాధిస్తేనే పూలేకి నిజమైన నివాళి

మాజీ డిజిపి, బిఎస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ డా. జుజ్జవరపు పూర్ణచంద్ర రావు

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్: బ్రిటిష్ వాళ్ళు వెళ్ళినా మన భారత రత్నాల చేతిలోకి రాజ్యాధికార పగ్గాలు వచ్చినా, అన్నీ వర్గాల ప్రజలకు మరీ ముఖ్యంగా బిసిలకు రాజ్యాధికార వాటా ఇంకా దక్కలేదని,బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు సాధిస్తేనే పూలేకి నిజమైన నివాళి అని మాజీ డిజిపి, బిఎస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్. జుజ్జవరపు పూర్ణచంద్ర రావు అన్నారు.జీవీఎంసీ గాంధీ బొమ్మ వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జ్యోతిబా ఫూలే మార్గమే బిసిలకు, అగ్రవర్ణాలైన ఆంధ్ర బ్రాహ్మణ వైశ్య వెలమ వర్గాలకు శరణ్యం. తెల్లదొరల దాస్యం కంటే దారుణమయింది మన రాష్ట్రంలోని కమ్మ, రెడ్డి నాయకుల రాజకీయ పెత్తనం అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు కులగణన నిర్వహించాలని బిసి వర్గాల డిమాండ్ జాతీయస్థాయిలో ముందుకొచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కులగణనకు అనుకూలంగా, బీజేపీ వ్యతిరేకంగా ప్రచారం చేశాయి. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ బీహార్ రాష్ట్రంలో కులగణన నిర్వహించి 65% గా తేలిన బిసి జనాభాకు అనుగుణంగా 65% రిజర్వేషన్లను ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్న కులగణన లెక్కల ప్రకారం బిసిలు 51.69%, ఓసీలు 23.54%, ఎస్సీలు 18.80%, ఎస్టీలు 5.86% ఉన్నట్లు బహిర్గతమయ్యింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి ఇప్పటివరకు అసెంబ్లీకి 2902 ఎంఎల్‌లు ఎన్నికయ్యారు. సమాజిక సమతుల్యత ఎంత లోపించిందో కింది ఇచ్చిన కులగణన లెక్కలు తేట తెల్లం చేస్తాయన్నారు.

కలెక్టరేట్లో చలివేంద్రం, ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రం

ప్రారంభించిన కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్: వివిధ పనులపై కలెక్టర్ కార్యాలయానికి వచ్చే ప్రజల సౌకర్యార్థం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం, ఉచిత మజ్జిగ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ శుక్రవారం ఉదయం లాంచనంగా ప్రారంభించారు. దీంతో పాటు ఎండవేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు వీలుగా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ఓఆర్ఎస్ కౌంటర్ను కూడా ప్రారంభించి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ క్రమంలో కలెక్టరేట్ సిబ్బందికి, ప్రజలకు ఆయన చేతుల మీదుగా మజ్జిగ అందజేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని యంత్రాంగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాల్లో చల్లని తాగునీరు, ఉచిత మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా అందుబాటులో ఉంటాయని డీఆర్వో భవానీ శంకర్ తెలిపారు. కలెక్టరేట్ కు వచ్చే ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో డీఆర్వోతో పాటు, కలెక్టరేట్ ఏవో ఈశ్వరరావు, ఆరోగ్య శాఖ సిబ్బంది, రెడ్ క్రాస్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జీవిఎంసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కు 20 వినతులు

జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ప్రభాకరరావు

విశాలాంధ్ర బ్యూరో- విశాఖ పట్నం: మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కి సంబంధించి 20 వినతులు వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని సమావేశ మందిరం లో సిపి లు, డీసీపీలు, ఏసీపీలుతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, ప్రతి శుక్రవారం జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, చీఫ్ సిటీ ప్లానరు అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి జివిఎంసి కి సంబంధించి 20 వినతులు వచ్చాయని, అందులో ముఖ్యంగా 2వ జోన్ కు 04, 3వ జోన్ కు 02, 5వ జోన్ కు 11, 6వ జోన్ కు 01, 7వ జోన్ కు 01, 8వ జోన్ కు 01 వినతులు వచ్చాయని తెలిపారు. జీవీఎంసీ పరిధిలో ప్రజలు పట్టణ ప్రణాళిక విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం నమోదుచేసుకోవచ్చునన్నారు. వచ్చిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు.

ఈరోజు బాలుకి తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఉగాది పురస్కారం...

హర్షం వ్యక్తం చేసిన విశాఖలోని వర్కింగ్ జర్నలిస్టులు

విశాలాంధ్ర-విశాఖ సిటీ : తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ప్రతిష్టాత్మకంగా అందజేసే ఉగాది పురస్కారానికి కెడబ్ల్యూజెడబ్ల్యూఏ ఉపాధ్యక్షులు, ఈరోజు-ఈఎన్ఎస్ చీఫ్ రిపోర్టర్ పి.బాలభాను(ఈరోజు బాలు) ఎంపికయ్యారు. ఈ మేరకు అవార్డ్స్ కమిటీ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. ఈరోజు బాలు పరిశోధనాత్మక కథనాలు, మానవీయ కథనాలు, మీడియా పై దాడులు జరిగినపుడు చేసిన ప్రత్యక్షంగా పోరాటాలు జర్నలిస్టులకు అందించే సేవలను గుర్తిస్తూ ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. ఈనెల 12న విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళా క్షేత్రంలో పెద్ద ఎత్తున జరిగే ఈ ఉగాది ప్రతిభా ఉగాది పురస్కారాల ప్రధానోత్సవానికి సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి ఎన్వీ రమణ, గౌరవ అతిథిగా కంచర్ల వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్(కెడబ్ల్యూజెడబ్ల్యూఏ) జాతీయ అధ్యక్షులు, ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ అధినేత, విశాఖ విద్యాదాత డా.కంచర్ల అచ్యుతరావు, ఆత్మీయ అతిథిలుగా మిలీనియం హీరో ఉపేంద్రబాబు హాజరై అందజేయనున్నారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహీత పి.బాలభాను(ఈరోజు బాలు) మాట్లాడుతూ, తనకు వచ్చిన ఈ పురస్కారాన్ని విశాఖలోని జర్నలిస్టులకి అంకితమిస్తున్నట్టు ప్రకటించారు. అతిరథ మహారాదుల నుంచి ఈ పురస్కారం అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. అంతేకాకుండా ఉగాది పురస్కారం అందుకోవడం అంటే బాధ్యతలు పెంచుకోవడమేనన్నారు. రానున్న రోజుల్లో మరింత బాధ్యతగా విధులు నిర్వహిస్తూ సమాజాభివృద్ధికి ఫోర్త్ ఫిల్లర్ పర్సన్ గా సేవలు అందించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానన్నారు. తనతోపాటు ఉగాది పురస్కారాలకు ఎంపికైన వారందరికీ అభినందనలు, తనకి ఉగాది పురస్కారానికి ఎంపిక చేసిన అవార్డ్స్ కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

అందుబాటులోకి సాంసంగ్ ఓడిస్సీ గేమింగ్ మానిటర్లు

విశాలాంధ్ర-విశాఖపట్నం: భారతదేశపు అగ్రగామి వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన శామ్‌సంగ్, 2025 సంవత్సరానికై ఓడిస్సీ గేమింగ్ మానిటర్ల లేటెస్ట్ లైనప్‌ను ప్రకటించింది. ఇందులో గ్లాసెస్ రహిత 3డీ అనుభూతిని అందించే ఒడిస్సీ 3డీ పరిశ్రమలో మొట్టమొదటిసారిగా 4కే 240 హెచ్ జెడ్ రిఫ్రెష్ రేట్‌తో వచ్చిన ఒడిస్సీ ఓఎల్ఈడి జీ8, అల్ట్రా-ఇమ్మర్సివ్ అనుభూతిని ఇచ్చే కర్వ్ డిజైన్‌లో ఒడిస్సీ జీ9 వంటి అధునాతన మోడళ్లను ప్రవేశపెట్టింది. ఇమ్మర్షన్ అధిక పనితీరును మెరుగుపరిచే లక్ష్యంతో రూపొందించబడిన ఈ మానిటర్లు, గేమర్లు, కంటెంట్ సృష్టికర్తలు అత్యుత్తమ దృశ్య నమ్మకతను కోరుకునే నిపుణుల అవసరాలను తీర్చేలా రూపొందించబడ్డాయని సాంసంగ్ ఇండియా హెడ్ పునీత్ సేథీ చెప్పారు. కొత్తగా ప్రవేశపెట్టిన 27 అంగుళాల ఒడిస్సీ 3 డీ మానిటర్, దాని విప్లవాత్మక గ్లాస్ ఫ్రీ 3 డీ గేమింగ్ అనుభవంతో భారత మార్కెట్‌లో ఒక గేమ్ ఛేంజర్‌గా నిలవనుందన్నారు.

త్రిభువన్ సహకారి విశ్వవిద్యాలయ బిల్లు ను స్వాగతించిన ఇఫ్కో

విశాలాంధ్ర-విశాఖపట్నం: లోక్‌సభలో త్రిభువన్ సహకారి యూనివర్సిటీ బిల్, 2025 ను మార్చి 26 న దిగువ సభ ఆమోదం తెలపడంపై ఇఫ్కో స్వాగతించింది. 75 సంవత్సరాల స్వాతంత్ర్యం తరువాత, ఈ రోజు దేశం తన మొదటి సహకార విశ్వవిద్యాలయాన్ని పొందుతోందని ఇఫ్కో మేనేజింగ్ డైరెక్టర్ ఉదాయ్ శంకర్ అవస్థీ అన్నారు. ఈ బిల్లు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని, స్వయం ఉపాధి చిన్న వ్యవస్థాపకత యొక్క పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేస్తుందని, సామాజిక చేరికలను పెంచుతుందని, ఆవిష్కరణ పరిశోధనలలో కొత్త ప్రమాణాలను నిర్ణయించే అవకాశాలను పెంచుతుందని ఆయన అన్నారు. ఒక విధంగా, దేశం మొత్తం సహకారం యొక్క స్ఫూర్తి నుండి ప్రేరణ పొందిన కొత్త సహకార నాయకత్వాన్ని పొందుతుందని ఆధునిక విద్యతో కూడి ఉంటుందని ఆయన అన్నారు. త్రిబుల్ వన్ యూనివర్సిటీ బిల్లు సహకార సంస్థల మార్గదర్శక అభివృద్ధికి చారిత్రాత్మక దశ అన్నారు. ఈ విశ్వవిద్యాలయం స్థాపన సహకార రంగంలో కొత్త విప్లవాన్ని తెస్తుందన్నారు.

సీపీఐ రాజకీయ ప్రచార ఆందోళనలను జయప్రదం చేయండి

కార్యకర్తలకు, ప్రజానీకానికి సిపిఐ పిలుపు

విశాలాంధ్ర-తగరపువలస: భీమిలి ఏరియా సిపిఐ సమితి సమావేశం కార్యదర్శి కాను రాంబాబు సహాయ కార్యదర్శి మోర పుల్లరాజు అలాగే కౌన్సిల్ సభ్యులు కార్యకర్తలు అందరూ పాల్గొని ప్రజాపోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశ విముక్తికై సాగిన స్వాతంత్రోద్యమ కాలం నుండి బడుగు బలహీన వర్గాలు, పేద, మధ్యతరగతి ప్రజానీకం సంక్షేమం కోసం సీపీఐ అనేక పోరాటాలు నిర్వహించింది. దేశంలో కార్మిక, కర్షక, ఇతర శ్రమజీవుల ప్రయోజనాల పరిరక్షణ కోసం ప్రజా ఉద్యమాలను నడవడం ద్వారా సమాజంలో గణనీయమైన మార్పులకు కృషి చేస్తుంది. కేంద్రంలో మోదీ ప్రధానిగా అధికారం చేపట్టిన నాటి నుంచి దేశం అన్ని రంగాల్లో వెనుకబాటు పట్టింది. సామాన్యులు జీవించలేని స్థితి ఏర్పడింది. నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పెట్రోల్ డీజిల్, వంటగ్యాస్ ధరల పెరుగుదలకు హద్దు లేదు. అంతకుముసుపు రూ. 70 ఉన్న పెట్రోలు రూ.112లదు. రూ. 52 ఉన్న డీజిల్ రూ. 100కు పైగా పెరిగింది. రూ. 400 ఉన్న గ్యాస్ సిలెండరు రూ.1100లకు చేరింది. ఇంటి పన్నులు, ఆస్తి పన్నులు భారీగా పెంచాలని రాష్ట్రాలను బెదరిస్తోంది. చివరికి చెత్త మీద కూడా పన్నులు వేసేలా చేస్తోంది. విద్యుత్ సవరణ చట్టం పేరుతో విద్యుత్ బిల్లుల రూపంలో చుక్కలు చూపిస్తోంది. మోదీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజల ఆదాయం ఒక నయా పైసా పెరగలేదు. ఉద్యోగాలు ఊడి నిరుద్యోగులుగా మారుతున్న వారి సంఖ్య నిత్యం పెరుగుతోంది. గత 45 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం పెరిగింది. పేదరికం తీవ్రమైంది. దేశంలో సంతోషం అనేది లేకుండా పోయింది. 2014 నాడు పేర్కొన్న ఏటా రెండు కోట్ల ఉద్యోగాల సృష్టి భూటకమని తేలింది. జీఎస్టీ అమలు, పెద్ద నోట్ల రద్దు తదితర నిర్ణయాల మూలంగా దాదాపు 16 కోట్ల మంది ఉద్యోగాల్ని కోల్పోయారు. దీనికి తోడు బరి తెగించి ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులన్నీ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టేందుకు కంకణం కట్టుకుంది. ఎసెట్ మానిటైజేషన్ పైపులైన్ (ఏఎంపీ) అనే పథకాన్ని తీసుకొచ్చి లాభాల్లో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా అమ్మేయాలని చూస్తోంది ప్రభుత్వ రంగాన్ని మొత్తం అంబాని, అధానిల వసం చేయడానికి చట్టసభలను అక్రమ చట్టాల తయారీ కేంద్రాలుగా మార్చివేసింది. కార్మిక హక్కులను కాలరాస్తూ కార్మిక చట్టాల్లో మార్పులు చేసి లేబర్ కోడ్లను రూపొందించింది. ఏటా రూ.18 లక్షల కోట్ల మార్కెట్ ఉన్న వ్యవసాయ రంగాన్ని పారిశ్రామిక వర్గాల చేతుల్లో పెట్టేందుకు మూడు వ్యవసాయ నల్ల చట్టాలను దేశం మీద రుద్దేందుకు ప్రయత్నించి రైతాంగం చేపట్టిన దీర్ఘకాలిక, చారిత్రాత్మక ఆందోళనతో వెనుక్కు తగ్గింది. భారత రాజ్యాంగాన్ని రూపుమాపాలని నిత్యం కుట్రలకు పాల్పడుతోంది. రాజ్యాంగం అందించిన ప్రాథమిక హక్కులను కాలరాస్తోంది. దేశంలో ఎక్కడ ఎన్నికలు వచ్చినా మతతత్వాన్ని రెచ్చగొట్టాలని చూస్తోంది. ఈడీ, సీబీఐ, ఐడీ తదితర సంస్థలను గుప్పిట్లో పెట్టుకుని ప్రతిపక్ష పార్టీల నేతలను బ్లాక్ మెయిల్ చేస్తున్నది. తమ మాట వినని నేతలను అక్రమ కేసుల్లో జైళ్లకు పంపుతోంది. జార?ండ్ సీఎం హెమంత్ సొరేన్, డిల్లీ మాజీ సీఎం కేశ్రీవాణి తదితరులను జైలు పాలు చేసి ప్రతిపక్షాల నేతలను బెదిరిస్తోంది. న్యాయవ్యవస్థను తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. తమకు అనుకూలమైన తీర్పులు ఇచ్చేవారికి పదవులు ఆశచూపుతోంది. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిన్ వర్మ ఇంట్లో వందల కోట్ల అవినీతి సొము బయటపడినా కేంద్రంలో చలనం లేకుండా పోయింది. ఇలాంటి దారుణాలు బిజెపి ప్రభుత్వం ఎన్నో చేసిందని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే స్థానికంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కనపెట్టి కాలయాపన చేస్తున్నారు. ప్రజా హక్కుల కోసం ఈ ప్రభుత్వం మాయ మాటలు చెప్పి పది నెలలు కాలం అయినప్పటికీ కూడా ఇంతవరకు ప్రజా సమస్యలపై స్పందించలేదు పేదవానికి రెండు సెంట్లు గ్రామాలలో మూడు సెంట్లు స్థలాలు అలాగే అర్హులైన వారికి పెన్షన్లు అలాగే రేషన్ కార్డులు ఇంకా ఇతర సదుపాయాలు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టలేదు కావున మనం పోరాటాలు చేస్తే గాని ఈ ప్రభుత్వం దిగి వచ్చే పరిస్థితి కనిపించట్లేదని ఈ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం నుంచి పోరాటాలకి ప్రజలు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు ఆదినారాయణ లక్షణరావు అలాగే సన్నీ బాబు అప్పారావు గోవిందరావు రామారావు మొదలగు కార్యకర్తలు పాల్గొని పోరాటాలకి సిద్ధం కావాలని నిర్ణయం చేశారు.

వ్యాసరచన పోటీలో ఏయూ విద్యార్థిని కోన మహాలక్ష్మికి జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతి

విశాలాంధ్ర-విశాఖపట్నం: భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వ శాఖకు అనుబంధంగా పనిచేస్తున్న కర్ణాటక రాష్ట్ర ధార్వాడకు చెందిన సెంటర్ ఫర్ మల్టీ డిసిప్లినరి డెవలప్మెంట్ రీసెర్చ్ వారు నిర్వహించిన జాతీయ స్థాయి వ్యాసరచన పోటీలో ఆంధ్ర విశ్వవిద్యాలయం తత్వశాస్త్ర విభాగానికి చెందిన మొదటి సంవత్సరం విద్యార్థిని కోన మహాలక్ష్మి జాతీయ స్థాయిలో రెండవ బహుమతిని గెలుచుకున్నారు. డైరెక్టర్ ఆచార్య బసవప్రభు జిర్లి చేతుల మీదుగా ధార్వాడలో విద్యార్థిని కి 7,000 నగదు బహుమతితో పాటుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. భారతీయ పురాతన విజ్ఞానం ప్రాతిపదికన ప్రాచీన సాంప్రదాయాలు సమకాలీన సమస్యలు అనే అంశంపై రాసిన వ్యాసానికి గాను జాతీయస్థాయి ద్వితీయ బహుమతిని పొందడం విశ్వవిద్యాలయానికి ఎంతో గర్వకారణమని బహుమతి పొందిన విద్యార్థిని ని ఆంధ్ర విశ్వవిద్యాలయ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎ . నరసింహారావు గారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తత్వశాస్త్ర విభాగాధిపతి ఆచార్య వాసపల్లి వెంకట్రావు గారు మరియు డాక్టర్ వీరకుమార్ పాల్గొన్నారు.